

రెవెన్యూ భూముల కేటాయింపులపై లెక్కలు తేల్చండి..


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 180 మంగళవారం 7 అక్టోబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# హైకోర్టులో తేల్చుకోండి



## బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ కొట్టివేత

**సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట**

**హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం**

**సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ**

న్యూఢిల్లీ, **అక్టోబర్ 6 (జర్నలిస్ట్ వార్త):** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు. మిగతాది 2లో...

## తీర్పు శుభ పరిణామం

**42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం**

**ఢిల్లీలో మీడియాతో మంత్రులు భట్టి, పొన్నం**



# సీజేఐపై బూటుతో దాడికి యత్నం..

## న్యాయవాది వేషంలో వచ్చి వస్తువు విసిరేందుకు ప్రయత్నించిన వ్యక్తి



సుప్రీంకోర్టులో సీజేఐ జస్టిస్ గవాయ్‌పై దాడికి విఫలయత్నం

వెంటనే అడ్డుకుని బయటకు తీసుకెళ్లిన భద్రతా సిబ్బంది

ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని మోదీ

సంయమనం పాటించిన సీజేఐని ప్రశంసించిన ప్రధాని

దుశ్చర్యపై సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘం తీవ్ర ఆగ్రహం

2లో.

# మావోయిస్టు పార్టీలో కలకలం

## : పొలిట్ బ్యూరోకు అగ్రనేత మల్లోజుల రాజీనామా



**ఉద్యమాన్ని కాపాడలేకపోయినందుకు క్షమాపణలు**

**అనవసర త్యాగాలకు ముగింపు పలకాలని సూచన**

**పార్టీ అధికార ప్రతినిధి జగన్‌పై విమర్శలు**

**అక్టోబర్ 6 (జర్నలిస్ట్ వార్త):**
మావోయిస్టు పార్టీలో పెను ప్రకంపనలు రేగాయి. ఆ పార్టీ అగ్రనేత, పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. సాయుధ పోరాటాన్ని విరమించాలని క్యాడర్‌కు పిలుపునిస్తూ ఆయన రాసిన లేఖ ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొన్ని అనివార్య కారణాల వల్ల, ఈ పదవిలో కొనసాగే అర్హత తనకు లేదని భావించి పార్టీని వీడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మిగతాది 2లో...

# పరిశ్రమలు పెట్టే వారికి అన్ని రకాల మద్దతు

## హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం

**రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం**

**సిఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ**

హైదరాబాద్, **అక్టోబర్ 6 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది. మిగతాది 2లో...




# రోగనిరోధక వ్యవస్థపై పరిశోధనలకు నోబెల్

**వైద్య శాస్త్రంలో ముగ్గురిని వరించిన నోబెల్ బహుమతి**

**మేరీ ఇ.బ్రున్‌కో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకాగుచీకి ప్రతిష్ఠాత్మక పురస్కారం**

**ఈ నెల 13 వరకు కొనసాగనున్న నోబెల్ బహుమతులు**




న్యూఢిల్లీ, **అక్టోబర్ 6 (జర్నలిస్ట్ వార్త):**
వైద్య శాస్త్రంలో విశేష కృషి చేసినందుకు గాను ప్రముఖ శాస్త్రవేత్తలు మేరీ ఇ.బ్రున్‌కో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకాగుచీకి అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం లభించింది. మిగతాది 2లో...

# మీ బకాయిలు మేం చెల్లిస్తున్నాం

**మీరు పనులు వదిలి వెళితే మేం చేస్తున్నాం -శరవేగంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం**

**హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి**

హైదరాబాద్, **అక్టోబర్ 6 (జర్నలిస్ట్ వార్త):**
మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మిస్టర్ హరీష్ రావు.. మీలాగా మాటలు కాదు, చేతల ప్రభుత్వం మాది అని విమర్శించారు. విద్యా, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నాం అని, శంకుస్థాపన స్థాయిలో వదిలి వెళ్లిపోయిన హాస్పిటల్స్ ఈ 21 నెలల్లో వేగంగా నిర్మిస్తున్నాం అని అన్నారు. మీ ప్రభుత్వం 40 వేల కోట్ల బకాయి పెట్టిపోతే.. తాము చెల్లిస్తున్నాంఅని మండిపడ్డారు. నిత్యం మా ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నాను అనిమిగతాది 2లో...



# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక...

**జూబ్లీహిల్స్ సహా పలు రాష్ట్రాల్లోని ఉపఎన్నికలకు షెడ్యూల్ విడుదల**

**13న ఉపఎన్నిక నోటిఫికేషన్, 21 వరకు నామినేషన్**

**జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3,92,669 ఓటర్లు**



2లో.

## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...

# కటింగ్ మాస్టర్

**: రేవంత్‌పై హరీశ్ రావు సెటైర్లు**

**కేసీఆర్ పనులకు రిబ్బన్లు కట్ చేయడమే రేవంత్ పని అని ఎద్దేవా**

హైదరాబాద్, **అక్టోబర్ 6 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాదని, ఆయనో 'కటింగ్ మాస్టర్' అని ఘాటుగా మిగతా 2లో...



## రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడిన

# జస్టిస్ వి.గోపాల గౌడ

**వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం**

**గోపాలగౌడ తీర్పులు చారిత్రాత్మకం**

**చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్ కల్యాణ్**

బెంగళూరు, **అక్టోబర్ 6 (జర్నలిస్ట్ వార్త):**సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని మిగతాది 2లో...




జర్నలిస్ట్ వార్త



# సీజేఐపై బూటుతో దాడికి యత్నం..

న్యూఢిల్లీ, **అక్టోబర్ 6 (జర్నలిస్ట్ వార్త):**
దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సోమవారం తీవ్ర కలకలం రేగింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ పైకి ఓ వ్యక్తి బూటు విసిరేందుకు యత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన జస్టిస్ గవాయ్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు.

వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా, న్యాయవాది దుస్తుల్లో ఉన్న ఓ వ్యక్తి అనూహ్యంగా ధర్మాసనం వైపు దూసుకొచ్చాడు. సీజేఐ జస్టిస్ గవాయ్‌పైకి తన పాదరక్షను విసిరేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకుని కోర్టు హాలు నుంచి బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ఆ వ్యక్తి 'సనాతన ధర్మం' గురించి




నినాదాలు చేసినట్లు సమాచారం. ఈ అనూహ్య ఘటనతో విచారణకు కొద్దిసేపు అంతరాయం కలిగినా, సీజేఐ జస్టిస్ గవాయ్ ఏమాత్రం చలించలేదు. "ఇలాంటి వాటివల్ల మన ఏకాగ్రత దెబ్బతినకూడదు. మేం చలించం. ఇవి నన్ను ప్రభావితం చేయలేవు" అని వ్యాఖ్యానించి విచారణను కొనసాగించారు. ఆ తర్వాత, దాడికి యత్నించిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, ఆ విషయాన్ని విస్మరించాలని ఆయన సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. "సుప్రీంకోర్టులో సీజేఐ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి ప్రతి భారతీయుడినీ ఆగ్రహానికి గురిచేసింది. ఇలాంటి నీచమైన చర్యలకు మన సమాజంలో చోటు లేదు. ఇది తీవ్రంగా ఖండించదగింది" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ జస్టిస్ గవాయ్ ప్రదర్శించిన సంయమనాన్ని ప్రశంసించారు. ఇది న్యాయ విలువల పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తోందని అభినందించారు. మరోవైపు, ఈ దుశ్చర్యను సుప్రీంకోర్టు అడ్వొకేట్స్-ఆన్-రికార్డ్ అసోసియేషన్ (స్కోరా) ఏకగ్రీవ తీర్మానంతో ఖండించింది. న్యాయవాద వృత్తికే అవమానకరమైన ఈ చర్య, న్యాయస్థానం గౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.

# పరిశ్రమలు పెట్టే వారికి అన్ని రకాల మద్దతు

(మొదటి పేజీ తరువాయి)
రూ.9 వేల కోట్లతో ఎ÷-లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థను సీఎం అభినందించారు. ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్శిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు. తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలిలిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్షరింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎలిలిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలిలిల్లీ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎంతో పాటు ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలిలిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలిలిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ



పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎలిలిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎలిలిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా దయాబెటిస్, ఒబెసిటీ, అల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది.

ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలిలిల్లీ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయి. హైదరాబాద్ లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ భారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.

# హైకోర్టులో తేల్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)
హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. అంతేగాకుండా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వీరు సీనియర్ న్యాయవాదులతో ఆదివారం నుంచి మంతనాలు జరిపారు. ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని కోరారు. దీంతో ఇక ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు దాదాపుగా మార్గం సుగమమయ్యిందని భావిస్తున్నారు.

## తీర్పు శుభ పరిణామం

సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం అభిషేక్ మనుసింఘ్వి వాదనలు గట్టిగా వినిపించారన్నారు. అంతకు ముందు మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ల కల్పనకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందని తమకు నమ్మకం ఉందని చెప్పారు. ఇందిరా సహానీ కేసు తీర్పు ఆధారంగా తెలంగాణలో రిజర్వేషన్లు కల్పించవచ్చన్నారు. సిపెక్ సర్వే ద్వారా సమగ్రమైన జన గణన వివరాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని వెల్లడించారు. రిజర్వేషన్ల కల్పన కోసం హైకోర్టు, సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం వాదనలు వినిపిస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాగా.. బీసీ రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టులో జరిగే వాదనలు సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి కోర్టుకు హాజరయ్యారు. సుప్రీం తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటికి ఇంటికి సర్వే నిర్వహించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడిన జస్టిస్ వి.గోపాల గౌడ

(మొదటి పేజీ తరువాయి)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భగా పవన్ మాట్లాడుతూ...పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ



చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పు కొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు.

# రోగనిరోధక వ్యవస్థపై పరిశోధనలకు నోబెల్

(మొదటి పేజీ తరువాయి)
వైద్య విభాగంతో ప్రారంభమైన నోబెల్ పురస్కారాల ప్రకటనలు ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగుతాయి. మానవ శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ తన సొంత అవయవాలపై దాడి చేయకుండా ఎలా నిరోధించబడుతుందనే రహస్యాన్ని ఛేదించినందుకు గాను వీరికి ఈ పురస్కారం లభించింది. వీరి పరిశోధనలు పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్ అనే విధానంపై దృష్టి సారించాయి. దీని ద్వారా నియంత్రిత టీ కణాలుగా పేర్కొనబడే ప్రత్యేక రోగనిరోధక కణాలు ఆటోఇమ్యూన్ వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించే సంరక్షకులుగా ఎలా పనిచేస్తాయో వారు తమ పరిశోధనలు గుర్తించారు.

# మావోయిస్టు పార్టీలోకలకలం

(మొదటి పేజీ తరువాయి)
ఈ మేరకు పార్టీ క్యాడర్‌ను ఉద్దేశించి ఆయన ఓ లేఖ విడుదల చేశారు. పార్టీ ఇప్పటివరకు అనుసరించిన పంథా పూర్తిగా తప్పని, దీనివల్ల ఉద్యమం తీవ్రంగా నష్టపోయిందని అంగీకరించారు. ఉద్యమాన్ని ఓటమి పాలుకాకుండా కాపాడలేకపోయినందుకు తాను క్షమాపణలు కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. జరిగిన తప్పుల నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం ఒక టీకా లాంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయుధాలు వీడాలనే నిర్ణయంపై పార్టీలో అంతర్గతంగా చర్చ జరిగిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి జీవించి ఉన్నప్పుడే ఈ అంశంపై చర్చ జరిగిందని గుర్తుచేశారు. ఈ విషయంలో పార్టీ అధికార ప్రతినిధి జగన్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. ప్రస్తుత ఫాసిస్టు పరిస్థితుల్లో సాయుధ పోరాటం ద్వారా లక్ష్యాన్ని చేరుకోలేమని స్పష్టం చేశారు. అనవసర త్యాగాలకు ఇకనైనా ముగింపు పలికి, పార్టీ క్యాడర్‌ను కాపాడుకోవాలని ఆయన హితవు పలికారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని క్యాడర్‌కు ఆయన సూచించారు.

# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక...

హైదరాబాద్, **అక్టోబర్ 6 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 11వ తేదీన పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. తెలంగాణతో సహా వివిధ రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అనివార్యమైంది.
ఈ నెల 13న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఉంది. నామినేషన్ల పరిశీలన ఈ నెల 22న చేపట్టనుండగా, నామినేషన్ల ఉపసంహరణ గడువు అక్టోబర్ 24. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది. తెలంగాణతో పాటు జమ్ము కశ్మీర్, ఒడిశా, ఝార?ండ్, మిజోరాం, పంజాబ్, రాజస్థాన్ లో కూడా ఉప ఎన్నికలు జరగనున్నాయి. అన్ని రాష్ట్రాల్లోని ఉప ఎన్నికలు, ఫలితాలు ఒకే రోజు వెలువడనున్నాయి. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు.

# రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...
# కటింగ్ మాస్టర్

(మొదటి పేజీ తరువాయి)
విమర్శించారు. జేబులో ఎప్పుడూ కత్తెర పెట్టుకుని తిరుగుతూ, కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులకు రిబ్బన్లు కత్తిరించడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఒకవేళ రిబ్బన్లు కత్తిరించకపోతే, కేసీఆర్ అమలు చేసిన పథకాలను కత్తిరించడమే రేవంత్ పని అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని పదేపదే చెబుతున్న సీఎం రేవంత్, అదే ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరానికి నీటిని ఎలా తరలిస్తున్నారని హరీశ్ సూటిగా ప్రశ్నించారు. "కేసీఆర్ చెమటోడ్చి నిర్మించిన ప్రాజెక్టు కాళేశ్వరం. మరి మల్లన్నసాగర్‌ను మీ నాన్న కట్టారని నీళ్లు తీసుకెళుతున్నారా?" అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని చెప్పినా ప్రజలు ఇక నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలికొదిలేసిందని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. కొత్తగా పింఛన్లు ఇవ్వకపోగా, ఉన్న రెండు లక్షల పింఛన్లను తొలగించారని ఆరోపించారు. కల్యాణలక్ష్మి పథకం కింద 8 లక్షల తులాల బంగారం లబ్ధిదారులకు బాకీ పడ్డారని తెలిపారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ ఇచ్చి 20 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని, ఎన్నికల ముందు రజినీకాంత్‌లా కనిపించిన రేవంత్, అధికారంలోకి వచ్చాక 'గజినీకాంత్'లా హామీలను మర్చిపోయారని సెటైర్లు వేశారు. రైతులకు కనీసం యూరియా సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వమని దుయ్యబట్టారు.
ఈ సందర్భంగా బీజేపీ ఎంపీలపైనా హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. "వడ్లకు ఒక నీతి, గోధుమలకు మరో నీతా?" అని కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఉందా? అని సవాల్ విసిరారు. రాష్ట్రంలో తమ పార్టీ కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తే, వాటన్నింటినీ పింక్ బుక్కులో రాసిపెట్టుకుంటున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే వారి సంగతి చూస్తామని హెచ్చరించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అన్ని జిల్లాల్లోనూ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మీ బకాయిలు మేం చెల్లిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)



రేయింబవళ్లు పనులు వేగంగా జరుగుతున్నాయని కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. 'సనత్ నగర్ టిమ్స్ అక్టోబర్ 31కి ప్రారంభిస్తామని ఇప్పటికే చెప్పాం. అల్వాల్ హాస్పిటల్ వద్ద 1000 మంది ఒకే షిఫ్టులో పని చేస్తున్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తాం. ఎల్బీనగర్ వచ్చే జూన్ నాటికి అందుబాటులోకి తెస్తాం. నిమ్స్ హాస్పిటల్ 2 వేల కోట్లతో నిర్మిస్తున్నాం, వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. వరంగల్ హాస్పిటల్ ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి తెస్తాం. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి రాజకీయం కోసం పొలిటికల్ విజిట్స్ చేశారు. ప్రజల మేలు కోసం మేము చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం' అని హరీష్ రావును ఉద్దేశించి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నూతన భవనంను మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 'సుమారు 8 కోట్ల వ్యయంతో కార్పోరేట్ స్థాయి హంగులతో ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నిర్మించాం. త్వరలో డిజిటల్ క్లాస్‌తో పాటు ఏసీ రూంలు ఏర్పాటు చేయనున్నాం. ఈ పాఠశాల తెలుగు రాష్టాల్లో్ కెల్లా బెస్ట్ మోడల్ స్కూల్‌గా నిలవనుంది. విద్యకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచంతో పోటీ పడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు, మా క్యాబినెట్ అంతా కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని నిర్ణయించాం. 20 వేల కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో ఈ అధునాతన రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నాం. నల్గొండలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్లాబ్ లెవల్ వరకు వచ్చింది. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలను ఇంత చక్కగా నిర్మించేందుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, జిల్లా కలెక్టర్ హరి చందన, ఆర్ అండ్ బీ అధికారులు, నిర్మాణ సంస్థకు నా శుభాకాంక్షలు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నా శుభాశీస్సులు' అని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.

# రామాలయానికి నగదు అందజేత



**గణపురం /అక్టోబర్6(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో రాబోయే కార్తీక మాసంలో జరగనున్న గణపతి, శివలింగ, నవగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హసన్పర్తి గ్రామానికి చెందిన మొడెం అనుష ప్రవీణ్ కుమార్ గౌడ్ తన వంతు సహాయం అందించారు. ఆయన ఆలయ అభివృద్ధికి తన వంతుగా ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్‌కు రూ.10,116ను అందజేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ వేద మంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్ గౌడ్, భటిక స్వామి, బూర రాజగోపాల్ గౌడ్, మాదాసు మొగిలి గౌడ్, మాదాసు అర్జున గౌడ్, ఉయ్యాల బిక్షపతి గౌడ్, దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, మోటపోతుల రాజన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి



**రాయపర్తి/అక్టోబర్ 6(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని సూర్య తండా, ఏకే గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా క్లస్టర్ ఇంచార్జి బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు భూక్యా సురేందర్ రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.సూర్య తండా, ఏకే గ్రామాలలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటి ఇంటికి తిరుగుతూ కార్డులను పంచారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్,మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు మునావత్ నారాయణ,హలవత్ రమేష్,మాజీ ఎంపీటీసీ మునావత్ వెంకన్న,మాలోత్ వసుంధర్, మూడు రవీందర్, మునవత్ కిషన్, మూడు రవీందర్, హలవత్ జనార్దన్, ఆకారపు ఎల్లయ్య, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందుల రాకేష్ ను సన్మానించిన మాస్ ప్రతినిదులు



**రాయపర్తి/అక్టోబర్ 6(జర్నలిస్ట్ వార్త):**వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని బంధన పల్లి గ్రామానికి చెందిన ఇల్లందుల రాకేష్ ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి నిర్మల్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా నియతులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను సోమవారం మహా ఆది సేవ సమితి నాయకులు శాలువాతో సన్మానించి జ్ఞానాన్ని పరిచయం చేసి మాస్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహానటి సేవా సమితి సభ్యులు అలువాల విజయ్ కుమార్, వరంగల్ డిసిహెచ్ఎస్ డాక్టర్ రామ్మూర్తి, కొండేటి మధు, కొండేటి భాస్కర్,సుదర్శన్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం మరొకసారి చాటిన డాక్టర్ కొలిశెట్టి




**తల్లాడ/అక్టోబర్ 6(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా ఏనుకూరు మండలం కేసుపల్లి గ్రామానికి చెందిన బోజడ్ల పుల్లయ్య వెంట్రావమ్మ కుమారుడు అనుకోని ప్రమాదంలో బ్రెయిన్ స్టాక్ తో సంకల్ప హాస్పిటల్ లో కోమలో ఉన్నాడు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గాయత్రి హెల్పింగ్ హాండ్స్ అధినేత కొలిశెట్టి నరేష్ తన దాతృత్వంలో భాగంగా తన వంతుగా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ మీకు తోచిన అంతా సహాయం చేయండి ఆ తల్లి కన్నీరు అర్ధనాథాలు చూసి మీ వంతుగా మీరు కూడా 50 100 200 మీకు తోచిన సహాయం చేయండి అంటూ మరి కొంతమంది దాతలు అందరి ముందుకు వస్తే ఒక ప్రాణాన్ని కాపాడిన వాళ్ళం అవుతాము అని సందర్భంగా తెలియజేశారు. సహాయం చేయదలచుకున్న దాతలు ఎవరైనా ఉంటే ఈ నెంబర్కు ఫోన్ పే ఆర్ గూగుల్ పే చేయగలరు. 9550301054.

# గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన వడ్డే సాయిభార్గవ్ ను సన్మానించిన మాజీ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల..




**తల్లాడ/అక్టోబర్ 6(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో డిప్యూటీ తహశీల్దార్ ఉద్యోగం సాధించిన తల్లాడ మండలంలోని కలకోడిమ గ్రామానికి చెందిన వడ్డే రమేష్ బాబు, రజిని దంపతుల కుమారుడు సాయి భార్గవ్ ను తల్లాడ మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల, బీఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు సన్మానించారు. సోమవారం ఆ గ్రామంలో ఆయనను శాలువాలతో సన్మానించి సత్కరించారు. వడ్డే భార్గవ్ సామాన్య రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి. చిన్ననాటి నుండి చదువులో రాణిస్తూ గురుకులాలో విద్యాభ్యాసం చేశారు. గతంలో గ్రూప్ 4 ఉద్యోగం రాసి జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మరలా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదివి గ్రూప్-2 రాయడంతో డిప్యూటీ తహశీల్దార్ గా ఉద్యోగం సాధించారు. తమ గ్రామానికి చెందిన యువకుడికి ఉద్యోగం రావడం పట్ల ప్రమీల దంపతులు అభినందనలు తెలిపారు. విదేశాల్లో చదవాలనే తల్లిదండ్రుల కోరిక ఉన్నప్పటికీ ఆ యువకుడు మాత్రం స్వదేశంలోనే ఉద్యోగం సాధించి సేవ చేయాలనే తలంపు ఉండటంతో ఇక్కడే చదివి ఉద్యోగం సాధించినట్లు సాయి భార్గవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామస్తులు తాళ్లూరి నాగభూషణం, తాళ్లూరి చిన్నా, ఆదూరి మారతమ్మ, కృష్ణ, గోళ్ల ఐతమ్ రాజు, తేల్లూరి మల్లయ్య తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు..

**- సంక్షేమం,అభివృద్ధి కాంక్షించి చేరుతున్నట్లు వెల్లడి.- కాంగ్రెస్ పార్టీ,ప్రణవ్ నాయకత్వమే మాకు ప్రాధాన్యం.**

**- వీణవంక మండలంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్థాం..హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్**





**హుజురాబాద్/అక్టోబర్6 (జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ స్థానిక సంస్థల నోటిఫికేషన్ దగ్గరికొస్తున్న కొద్దీ హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ కనిపిస్తుంది.ఓ వైపు ఎన్నికలకు క్యాడర్ ను సమాయత్తం చేస్తూనే,క్యాడర్ లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు.వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామం నుండి బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి పెద్ద ఎత్తున పలువురు నాయకులు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు,రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తామని వీణవంక మండలం నుండి ఎక్కువ మెజారిటీ స్థానాలు అందిస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర...

**భూపాలపల్లి /అక్టోబర్6(జర్నలిస్ట్ వార్త):**

ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఎన్నికల హామీలు అమలు అయ్యే వరకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తాం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు వేశాలపల్లి మరియు భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డు ప్రతి ఇంటిలో ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు మనకి పడ్డ బాకీ గురించి మన దగ్గరకు వచ్చే కాంగ్రెస్ నాయకులను అడగాలంటూ కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ

ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఎన్నికల హామీలు అమలు చేయడం కొరకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కొరకు కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును ఈరోజు ప్రతి ఇంటికి ఇచ్చి మరొకసారి ఎన్నికల హామీలను ప్రజలకు గుర్తు చేసి రేపు రాబోవు రోజుల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా ఉండటం కొరకు మరి ఈరోజు మా పార్టీ పిలుపుమేరకు కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుంది. రూ. 2500 ఇవ్వలేదని మహిళలు వాపోతున్నారు, కనీసం కేసీఆర్ ఉన్నప్పుడు దసరా పండుగకు చీర ఇచ్చేది





రెండు సంవత్సరాల నుంచి ఒక చీర కూడా మాకు రాలేదు అని చెప్తా ఉన్నారు. చదువుకునే విద్యార్థినిలకు స్కూటీలు విద్యార్థిన్లు రాలేదని, నిరుద్యోగ భృతి గతిలేదని చెప్తా ఉన్నారు. రైతులయితే కనీసం యూరియా బస్తా కూడా దొరక మేము ఇబ్బంది పడుతున్నామని బాధపడుతున్నారు.ఇట్లా ప్రతి వర్గాన్ని ప్రశ్నిస్తే మరి ఇబ్బంది పడుతున్నటువంటి విషయాలు చెప్తా ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారికుండేటువంటి 60 నెల కాల వ్యవధిలోపట 22 నెలలు కాలం అయిపోయింది ఇక 38 నెలలు మాత్రమే వాళ్లకు సమయం ఉన్నది.

కనీసం ఇప్పటికైనా ఎన్నికల హామీలను అమలు చేసి ప్రజలకు ఇచ్చినటువంటి మాట నిలబెట్టుకోవాల్సిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. ఒకవేళ ఇలాగే కొనసాగే పరిస్థితి ఉంటే రేపు ఎప్పుడు ఎన్నికలు వచ్చిన ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ యొక్క కాలపర్తి పూర్తయి సంవత్సరం అయిపోయింది.

ఎన్నికలు పెట్టాల్సి ఉండే మొత్తం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసింది ఈ ప్రభుత్వం.ఎంపీటీసీ,జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడు పెట్టిన ప్రజలు ఓట్ల రూపంలో ఈ ప్రభుత్వానికి సరైనటువంటి గుణపాఠం చెప్పాలని సందర్భంగా మీ ద్వారా కోరుతున్నాం.రైతులను, యువకులను, మహిళలను మరి అన్ని వర్గాల ప్రజలను పట్టణ మరియు గ్రామీణ ప్రాంత ప్రజలను అందరిని కూడా ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది.కాబట్టి తప్పకుండా సమయం వచ్చినప్పుడు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు.

వారి వెంట భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలనలో అన్ని మోసాలు

**భూపాలపల్లి ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్... - బి.ఆర్.ఎస్ డోకా కార్డును విడుదల చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**- - బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామాలలో తిరుగుతూ కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ దుష్ప్రచారం చేయడం చాలా సిగ్గుచేటు**

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**భూపాలపల్లి /అక్టోబర్6జర్నలిస్ట్ వార్త):** భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు. ప్రెస్ మీట్ లో గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేసిన మోసాలను వెల్లడిస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుండి 23 శాతానికి కుదించి బీసీలను డోకా చేసినది బిఆర్ఎస్ ప్రభుత్వం. వరి వేస్తే ఉరి అని రైతులను భయపెట్టి తన ఫామ్ హౌస్ లో మాత్రం వరి పంటను పండించి రైతులను డోకా చేశారు. 317 జీవోను తెచ్చి ఉద్యోగుల జీవితాలతో ఆడుకుని ఉద్యోగులకు 20వ తేదీ వరకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తీసుకువచ్చిన ఘనత గత టిఆర్ఎస్ ప్రభుత్వానిదే. మిగులు బడ్జెట్ తో ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది. రైతుబంధు పేరుతో కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, ఫంక్షన్ హాల్లకు,ప్రైవేట్ కాలేజీలకు ప్రజా సొమ్మును పంచిపెట్టినది బి.ఆర్.ఎస్ ప్రభుత్వానిది.అమరవీరుల కుటుంబాలను,ఉద్యమకారులను గుర్తించకుండా వారిని మోసం చేసినది బిఆర్ఎస్ ప్రభుత్వమే.పదేళ్ల కాలంలో సర్పంచులతో అభివృద్ధి పనులు చేయించి బిల్లులు ఇవ్వకుండా ఎగ్గొట్టి వారి ఆత్మహత్యలకు కారణమైనది బిఆర్ఎస్ ప్రభుత్వం.మహిళలకు పావలా వడ్డీకే 10 లక్షల రుణం ఇస్తానని ఇవ్వకుండా దూకా చేసినది బిఆర్ఎస్ ప్రభుత్వం.తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే టిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని మాట తప్పి మోసం చేసింది కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని డోకా చేసింది బిఆర్ఎస్ పార్టీ.దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని ఇవ్వకుండా డోకా చేసినది బిఆర్ఎస్ ప్రభుత్వము.ఇంటికో ఉద్యోగం ఇస్తానని అధికారంలోకి రాగానే ఇవ్వకుండా డోకా చేసినది బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు 3000 రూపాయల నిరుద్యోగ భృతిని ఇస్తానని డోకా చేసినది బిఆర్ఎస్ ప్రభుత్వం.పది సంవత్సరాల కాలంలో ఒక డీఎస్సీ కూడా వేయకుండా నిరుద్యోగులను డోకా చేసింది. బిఆర్ఎస్ ప్రభుత్వం.గ్రూప్.1 ప్రశ్నాపత్రాలు లీక్ చేసి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం.పదేళ్ల పాలనలో ఒక రేషన్ కార్డు ఇవ్వకుండా ప్రజలను డోకా చేసినది బిఆర్ఎస్ ప్రభుత్వం.-డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో హడావిడి చేసి పేదలకు ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసినది బిఆర్ఎస్ ప్రభుత్వం. ధరణి పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేసి ధరణిని అడ్డుపెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు భూములను అక్రమంగా కాజేసినారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మల్లవరంలో ఊటవాగుకి రోడ్డు, బ్రిడ్జి నిర్మించాలని రైతులు వినూత్న నిరసన

**పొలాలకు వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతున్న అన్నదాతలు**

**కలెక్టర్, మంత్రులకు వినతులు అందజేత**

**శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు ఆందోళన**

**తల్లాడ/అక్టోబర్ 6(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలో పొలాలకు వెళ్లే ఊటవాగుకు రోడ్డు, బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని ఆ గ్రామ రైతులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. గ్రామ సమీపంలో ఉన్న ఆ ఊటవాగులోకి దిగి ఎలా వెళ్లాలంటూ ప్రశ్నిస్తున్నారు. ఓట్లు కోసం నిత్యం తిరిగే నేతలు రైతుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్రంగా వైఫల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలో ప్రధాన సమస్య అయిన ఈ సమస్యను పరిష్కరించేంతవరకు ఓట్లు కూడా వేసేందుకు ముందుకు రామని భీష్మించుకుని కూర్చునే పరిస్థితి నెలకొంది. వివరాలు ప్రకారం..



మల్లవరం గ్రామం నుండి లోల్లూరుగూడెం తో పాటు పరిసర పొలాలకు వెళ్లాలంటే రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ వాగు కింద వందలాది ఎకరాలు సాగు విస్తీర్ణం జరుగుతాయి.అయితే వాగు ఉండటం వల్ల రైతులు అటువైపు వెళ్లేందుకు వాగులో నీరు ఉండటం వల్ల వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. అదే కాకుండా మహిళ రైతులు అయితే చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆ గ్రామానికి చెందిన అనేక మంది రైతులు ఇటీవల జిల్లా కలెక్టర్ అనుదీప్ తో పాటు మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఈ ప్రధాన సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాలు అందించారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో మల్లవరం గ్రామ రైతులు ఆ వాగులోకి దిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరిస్తేనే ఓట్లు వేస్తామని అంటున్నారు. రైతులకు న్యాయం చేస్తామని చెబుతున్న నేతలు ఈ సమస్యను పరిష్కరించడంలో వెనకడుగు వేస్తున్నారని తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు కల్పించుకొని ఈ ప్రధాన సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి

## రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి

**భూపాలపల్లి/రేగొండ అక్టోబర్ 6 (జర్నలిస్ట్ వార్త):** జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లుగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి గారు జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య , మండల ఇంచార్జీ, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి పాల్గొన్నారు.కీర్తి రెడ్డి మాట్లాడుతూ

"రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కట్టుబడి పని చేయాలి. జడ్పీటీసీ, ఎంపీటీసీ సర్పంచులు, వార్డు సభ్యుల స్థాయిలో అధిక సంఖ్యలో బీజేపీ అభ్యర్థులు గెలవడం ద్వారా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బీజేపీ బలమైన పునాది ఏర్పడుతుంది," అని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఆశాకిరణంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఉజ్వల యోజన, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, జన ధన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు కోట్లాది కుటుంబాలకు లబ్ధి చేకూర్చాయని, ఈ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం దమ్మన్నపేట గ్రామం నుంచి



పలువురు బిఆర్ ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరినవారికి కీర్తి రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు మాజీ ఉప సర్పంచ్ బత్తుల నరసయ్య,వార్డు మెంబర్ చీర శ్రీనివాస్,కటంగూరి శ్రీనివాస్,గురిశెట్టి భద్రయ్య, బాలాజీ రాజు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో బీజేపీ ప్రభుత్వంపై నమ్మకం పెరగడానికి కార్యకర్తలే మూలం. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయివరకు బీజేపీ బలపాటును విస్తరించాలి. ప్రతి గ్రామంలో బీజేపీ పతాకం ఎగురుతూ ఉండేలా కృషి చేస్తే మాత్రమే తెలంగాణలో పార్టీ బలపడుతుంది," అని ఆమె ఉత్సాహపరిచారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య మాట్లాడుతూ "భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి మార్గంలో దూసుకుపోతోంది. తెలంగాణలో కూడా బీజేపీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది. ప్రతి కార్యకర్త ఈ విశ్వాసాన్ని మరింత బలపరచాలి,అని అన్నారు.గ్రామ స్థాయిలో కార్యకర్తలే పార్టీకి మూలధనం. మీ కృషి వల్లే పార్టీ బలపడుతుంది. ప్రతి బూత్ స్థాయిలో బీజేపీ బలం పెరగాలని, స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ గెలుపు పతాకం ఎగురవేయడం మనందరి లక్ష్యంగా ఉండాలి,అని అన్నారు. తెలంగాణలో బీజేపీ వేగంగా విస్తరిస్తోందని, ప్రతి మండలంలో పార్టీ శక్తిని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. మోదీ సంకల్పాలు గ్రామస్థాయికి చేరాలంటే మనం అందరం ఒక జట్టుగా పనిచేయాలి," అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవికిరణ్, పెండ్యాల రాజు,కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పొల్సాని తిరుపతి రావు,బిజెవైయం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్, జిల్లా నాయకులు సుంకరి మనోహర్, బుచ్చిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు దయ్యాల కిరణ్,తూర్పటి మల్లేష్, మండల నాయకులు సత్తెనపల్లి శ్రీధర్,గన్ రెడ్డి లింగారెడ్డి,బింగి శ్రీను,శివక్రిష్ణ,సాదు దేవేందర్,మల్లయ్య,శివ రాజు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రారంభం నుండి ముగింపు వరకు

# సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలి

### ఎజిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.




**భూపాలపల్లి/అక్టోబర్6(జర్నలిస్ట్ వార్త):** ఎన్నికలు ప్రారంభం నుండి ముగింపు వరకు సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలనిజిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలుడల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోలు, ఎంపీడీవోలు ఆల్ నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు, పరిశీలన, గుర్తులు కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని, మారిన అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఏదైనా డౌట్స్ వస్తే చాలా సమస్యలు వస్తాయని, ముందు నుండే సమగ్రమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి పొరపాటుకు నిర్వహించొచ్చని వివరించారు. ఎన్నికలు ట్రాన్స్పరెన్సీ, సక్సెస్ ఫుల్ గా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, ఆడిట్ అధికారి మానస, డిఆర్డిఓ బాలకృష్ణ, డిఈఓ రాజేందర్, సిపిఓ బాబురావు, మత్స్యశాఖ అధికారి విజయకుమార్, అన్ని మండలాల ఎంపీడీవోలు మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నుండి జడ్పిటిసి టికెట్ ఆశిస్తున్న మందపురం సతీష్

**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్6 (జర్నలిస్ట్ వార్త):** రాబోయే జడ్పిటిసి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నుండి పోటీచేయడానికి మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన గోపా యువజనవిభాగపు జనగామ జిల్లా అధ్యక్షుడు,ప్రైవేట్ లెక్చరర్ మందాపురం సతీష్ గౌడ్ జడ్పిటిసి టికెట్ ఆశిస్తున్నట్లు తన అనుచరులు తెలిపారు.మందపురం సతీష్ ఇప్పగూడెంలో సెకండరీ విద్యను పూర్తి చేసుకొని.ఇంటర్ ఘనాపూర్ లో ప్రభు త్వ కళాశాలలో,డిగ్రీ లో బిఏ కాకతీయ యూనివర్సిటీ ఎంఏ నాగార్జున యూనివర్సిటీ లో పూర్తి చేసి ఏమను తర్వాత అనేక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే సంఘ్ లో ఒక భాగమైన జనహిత ఏకల్ విద్యాలయాలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర (క్షేత్ర) ట్రైనింగ్ ఇంచార్జ్ 2005 నుండి 2012 వరకు పని చేశాను.ఆతర్వాత 2012 నుండి పాలకుర్తి పోతన కాలేజీ లో అధ్యాపక (లెక్చరర్ ) విధులు నిర్వర్తిస్తూ ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో పనిచేశారు. మొన్న బెస్ట్ లెక్చరర్ అవార్డు తీసుకున్నాను.గతంలో బిజెపి మండ ల ప్రధాన



కార్యదర్శిగా,ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్టేషన్ ఘన పూర్ ఇంచార్జ్ గా, ఎమ్మెల్యేగా పోటీ చేసిన డాక్టర్ విజయరామారావుకి రూట్ మ్యాప్ ఇంచార్జ్ గా,ఆఫీస్ బేరర్ గా కూడా పని చేశారు. బిజెపి పార్టీలో అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.పార్టీకి విధేయుడు గా ఉన్నారు. 2019 లో కరోనా టైం లో సామాజిక స్పృహతో దాతల ద్వారా నిధులు సేకరించి అనేక సేవ కార్యక్రమాలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలో చేశారు. స్వగ్రామం అయినా ఇప్పగూడెం లో ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలలో పాలుపంచుకుం టున్నారు. యువ నాయకుడు గా విద్యావంతుడిగా, సామాజిక స్పృహ కలిగి ఓ సామాన్య వ్యక్తిగా, ప్రజల మధ్య ఉంటూ, ప్రజల సమస్య ల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యం తో జడ్పిటిసిగా పోటీ చేయాలనీ అనుకుంటున్నారు. అధిష్టానం అవకాశం కల్పిస్తే ప్రజలకు అన్ని విధాల సేవలందిస్తానని అంటున్నారు. దీనికి నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు.

# రెవెన్యూ భూముల కేటాయింపులపై లెక్కలు తేల్చండి..

## సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కు భూసేకరణ వేగవంతం..

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

**,(హైదరాబాద్)అక్టోబర్6 (జర్నలిస్ట్ వార్త):** :గత 30-40 సంవత్సరాల నుంచి రెవెన్యూ శాఖ తరపున వివిధ అవసరాల కొసం ప్రభుత్వ శాఖలకు కేటాయించిన భూముల వివరాలు, వినియోగం,ప్రస్తుతం వాటి పరిస్థితి తదితర అంశాలపై సమగ్ర నివేదికను రూపొందించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.వివిధ ప్రాజెక్టుల కోసం రెవెన్యూ విభాగం వేలాది ఎకరాల భూములను పలు విభాగాలకు ముఖ్యంగా ఇరిగేషన్, ఫారెస్ట్ శాఖలకు కేటాయించిందని అయితే రాష్ట్ర విభజన తర్వాత ప్రాజెక్టులలో మార్పులు చేర్పులు జరగడం తో పాటు కొన్ని రద్దుకూడా అయ్యాయని ఈ అంశాలను



పరిగణనలోకి తీసుకొని లెక్కలు తేల్చాలని అధికారులకు సూచించారు.గడచిన 30 సంవత్సరాలలో అటవీ శాఖకు రెవెన్యూ శాఖ కేటాయించిన భూమి ఎంత, అదేవిధంగా అటవీ శాఖ రెవెన్యూ శాఖకు కేటాయించిన భూమి ఎంత అనే వివరాలను రెండు శాఖలు సమన్వయంతో ఒక నివేదికను తయారుచేయాలని సూచించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1138 ఎకరాల అటవీ భూమి కేటాయించేందుకు ప్రతిపాదించారని ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు.అలాగే కేశవపురం త్రాగునీటి పథకం కోసం రెవెన్యూ శాఖ గతంలో అటవీశాఖకు 1030 ఎకరాల భూమిని కేటాయించింది. అయితే ఈ ప్రాజెక్ట్ రద్దయినందున సదరు భూమిని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు బదలాయింపునకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి , అటవీ పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, పీసీ సిఎఫ్,మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఏపెక్ట్ బస్టాండ్ వద్ద ప్రయాణికుల రద్దీ...

**సత్తుపల్లి/అక్టోబర్6(జర్నలిస్ట్ వార్త):** దసరా పండుగ అయిపోవడం తో గమ్యస్థానాలకు తిరిగి ప్రయాణం కట్టడం తో బస్ స్టాండ్ వద్ద విపరీత రద్దీ వాతావరణం కనపడుతుంది. దసరా పండుగ తర్వాత సొంత గ్రామాలకు వెళ్లిన ప్రజలు తిరిగి తమ గమ్య స్థానాలకు బయలుదేరడం తో గత రెండు రోజులుగా సత్తుపల్లి, కల్లూరు,పెనుబల్లి, తల్లాడ, వైరా, ఖమ్మం బస్ స్టాండ్ లలో విపరీత రద్దీ పెరిగింది. రద్దీ కి తగ్గ సరిపడ బస్ లు అందుబాటులో లేకపోవడం ఈ సమస్య కు ప్రధాన కారణం గా కనపడుతుంది. అరకొర వస్తున్న బస్ లలో ప్రయాణించాల్సి రావడం తో ప్రమాద కర పరిస్థితి లలో ఫూట్బోర్డ్ మీద నిలబడి ప్రయాణం చేసే దుస్థితి ప్రయాణికులకు ఏర్పడింది. పండుగ ముగిసిన వెంటనే రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ఆర్టీసీ వారు ముందస్తు గా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని బస్ ల సంఖ్య పెంచితే బాగుండేది అని ప్రయాణికులు వాపోతున్నారు.



# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షతన ఎన్నికల సన్నాహ సమావేశం

### జిల్లా నాయకుడు కేతినేని హరీష్

**తల్లాడ అక్టోబర్6(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలో కేతినేని థియేటర్ ఆవరణలో మండల నాయకులతో సమావేశం అయ్యారు. స్థానిక ఎన్నికలకు టిడిపి నాయకత్వం సంసిద్ధం కావాలని, అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై అవగాహన తెలుపుతూ ప్రచారం నిర్వహించాలని గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ నుండి తల్లాడ జెడ్పిటిసి ఎస్సి కావటంతో బిల్లుపాడు గ్రామం నుండి నారపోగు రాణి కి అవకాశం ఇవ్వాలని తెలుగు తమ్ముళ్లు తెలుగింటి ఆడపడుచులు కోరుతున్నాను కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు, టిడిపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు, దుగ్గినేని వెంకటేశ్వర్లు, నున్న రామారావు, నారపోగు. ప్రసాద్,గొర్ల. వెంకట రత్నం,పట్టణ అధ్యక్షుడు మొక్క కృష్ణార్జున్,టెంట్ హౌస్ సురేష్ బాబు,మండల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి.

### ఏ ఎస్సై కిషన్ నాయక్..

**వేలేరు/ అక్టోబర్6(జర్నలిస్ట్ వార్త ):** నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ఎంత లాభదాయకమో అంతే నష్టాలు కూడా ఉన్నాయని ఎ ఎస్సై కిషన్ నాయక్ అన్నారు. సోమవారం వేలేరు మండలంలోని పీచర జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్ అంటే కంప్యూటర్లు, సెల్ ఫోన్లు, ఇతర డిజిటల్ పరికరాలను ఉపయోగించినప్పుడు ఇంటర్నెట్ చేసే నేరపూరిత కార్యకలాపాలు, ఆర్థిక నష్టాలు, వ్యక్తిగత డేటా దొంగతనం, కంప్యూటర్లను సిస్టంలను దెబ్బతీయడం హ్యాకింగ్, వివిధరకాల లింకులను క్లిక్ చేయడం వలన మనయొక్క దాటా మొత్తం సైబర్ నేరగాల్ల చేతికి వెల్లి పోవడం వలన మనం ఆర్థికంగా నష్ట పోవడం జరుగుతోంది కనుక ఇలాంటివి జలిగితే వెంటనే స్థానిక పోలీనే స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# వరుసగా రెండోరోజూ ట్రాఫిక్ జామ్

### హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఇక్కట్లు

### ఎల్‌బి నగర్ మెట్రో వద్ద కిలోమీటర్ వరకు ప్రయాణికుల క్యూ




హైదరాబాద్, **అక్టోబర్6 (జర్నలిస్ట్ వార్త):** దసరా సెలవులకు వెళ్లిన వారు తిరిగి రావడంతో వరుసగా రెండోరోజూ విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. నల్గొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పెద్దకాపర్తి, చిట్యాల వద్ద వంతెన నిర్మాణ పనుల వల్ల ఈ సమస్య ఏర్పడింది. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగర బాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ప్లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేసారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చింతలకుంట నుంచి కొత్తపేట వరకు భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. చింతలకుంట పైవంతెనపై ట్రావెల్స్ బస్సులు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌జామ్ కారణంగా కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు.దసరా పండుగ సెలవులు ముగియడంతో ప్రజలు హైదరాబాద్ తిరిగి చేరుకుంటున్నారు. దీంతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎంతకూ వాహనాలు కదలక పోవడంతో జనం మెట్రో రైలును ఆశ్రయించారు. దీంతో ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. ఈ నేపథ్యంలో మెట్రో సిబ్బంది ప్రయాణికులను క్యూ పద్ధతిలో పంపిస్తున్నారు. జిల్లాల నుంచి వచ్చిన వారితోపాటు ఆఫీసులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లేవారు పెద్ద సంఖ్యలో ఉండటంతో కీలోమీటర్ మేర క్యూలైన్‌లో నిల్చున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. క్యూలైన్ నుంచి ప్లాట్‌ఫారం వద్దకు చేరేందుకు సుమారు రెండు గంటల సమయం పడుతున్నది. మరోవైపు చౌటుప్పల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నల్లగొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు వాహనాలు నిలిచిపోయాయి. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగరబాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ఎ÷-లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

## సమాజాన్ని ప్రగతిపథంలో నడిపించేది ఉపాధ్యాయులే,

**మండల విద్యాశాఖ అధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి.**




**వేలేరు/అక్టోబర్ 6(జర్నలిస్ట్ వార్త):** ఉపాధ్యాయులు అనునిత్యం బోధనావరంగా ఎన్నెనో నవాల్లను అధిగమిస్తూ సమాజానికే దిక్సూచిగా నిలుస్తూ విద్యార్థులను సమాజ ప్రగతిలో భాగస్వాములుగా తీర్చిదిద్దేది ఒక్క ఉపాధ్యాయునికే సాధ్యమని వేలేరు మండల విద్యాశాఖఅధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలోని మానవవనరుల విద్యాకేంద్రంలో సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో ఉపాధ్యాయుని బోధన కీలకమని ఉపాధ్యాయులు చాలాసంక్లిష్ట పరిస్థితులలో తమవిద్యాసేవలు అందిస్తున్నారు. అనునిత్యం బోధనాపరంగా ఎన్నెన్నో నవాల్లను అధిగమిస్తూ విద్యార్థుల శ్రేయస్సు ముఖ్యంగా సమాజ ప్రగతికి దోహదంగా భావిస్తూ సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించేది ఉపాధ్యాయులేనని కొనియాడారు. ఈకార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దళిత బిడ్డకు డాక్టరేట్

## హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు బాల్య మిత్రులు



**నర్సంపేట/అక్టోబర్6 (జర్నలిస్ట్ వార్త):** ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర శాఖ లో నర్సంపేట డివిజన్ చెన్నారావుపేట గ్రామానికి కి చెందిన తాళ్ల అజయ్ కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. మాజీ చరిత్ర విభాగాధిపతి,మాజీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్, సోషల్ సైన్స్ డీన్, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఆర్కియాలజీ మ్యూజియం మరియు హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ అయిన రిటైర్డ్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి పర్యవేక్షణలో తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర (1956 - 2014) అనే అంశంపై పరిశోధన కొనసాగింది. పరిశోధన లో భాగంగా జాతీయ ఫెలోషిప్ ఐ సి ఎస్ ఎస్ ఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్) కి ఎంపికై డాక్టోరల్ ఫెలో గా పరిశోధన చేస్తూ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధన పత్రాలు సమర్పించారు, చెన్నారావుపేట రాజీవ్ నగర్ కాలనీకి చెందిన తాళ్ల యాకయ్య, కరుణశ్రీ దంపతుల కుమారుడైన అజయ్ పాఠశాల విద్య 10 వ తరగతి చెన్నారావుపేట జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల లో, నర్సంపేట ఇంటర్మీడియట్ మహేశ్వర (ఎం.ఆర్), డిగ్రీ ఆచార్య కళాశాలలో పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీ పీ.జీ కాలేజీలో ఎం.ఎ పూర్తి చేశాడు. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ లో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. మొదటి నుండి సామాజిక శాస్త్రాల విద్య అధ్యయనంతో పాటు చదువుకున్న జ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలనే లక్ష్యంతో సామాజిక సమస్యల పరిష్కారంగా సామాజిక,రాజకీయ అంశాల పట్ల చురుగ్గా ఉంటూ అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు. బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్)నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. గ్రామంలో భీమ్ సేన యూత్ ఏర్పాటుచేసి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేశారు, దళిత శక్తి ప్రోగ్రాం (డి.ఎస్.పి) మండల అధ్యక్షుడిగా,విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ గా పనిచేశాడు. ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్ టి ఎస్ ఏ) ను ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ అమలు ఉద్యమం,ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాల చైతన్య కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా బందు,మిత్రులు, గ్రామస్థులు పలువురు అభినందనలు తెలిపారు.

## ఖమ్మం జిల్లా అటవీశాఖలో

# ఖైర్ కలప అక్రమ రవాణాపై కఠిన చర్యలు

## సస్పెన్షన్‌లో చింతకాని బీట్ అధికారిని ఉంచిన శాఖ

**ఖమ్మం బ్యూరో/అక్టోబర్ 6(జర్నలిస్ట్ వార్త):**
ఖమ్మం జిల్లాలో ఖైర్ (అకాసియా కాటేచు) కలప అక్రమ రవాణాపై వచ్చిన వార్తలపై అటవీశాఖ దృష్టి సారించింది. చింతకాని బీట్ నుండి ప్రోసోపిస్ జూలిఫ్లోరా పేరుతో మోసపూరిత ఎన్‌ఓసీల ద్వారా విలువైన ఖైర్ కలపను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు ఆరోపణలు రావడంతో, శాఖ వెంటనే విచారణ ప్రారంభించింది.
జిల్లా అటవీ అధికారి పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్స్ రేంజ్ విచారణ జరిపింది. విచారణలో చింతకాని బీట్ ఇన్‌చార్జి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అధికార పరిధి మించి, ఎటువంటి ఫీల్డ్ వెరిఫికేషన్ లేకుండా ఎన్‌ఓసీలు జారీ చేసినట్లు తేలింది. దీంతో ఆయన్ని తక్షణ సస్పెన్షన్‌లో ఉంచినట్లు శాఖ వెల్లడించింది.

### విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాలు

ఖమ్మం జిల్లాలో ఖైర్ చెట్ల నరికివేత జరగలేదని తేలింది. మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో ప్రైవేట్ భూములపై చెట్లు నరికివేసి, వాటిని ఖమ్మం మూలంగా చూపించి మోసపూరిత ఎన్‌ఓసీలతో రవాణా చేసినట్లు నిర్ధారణ.
డిజిటల్ ఎన్‌ఓసీలలో జాతులు, గమ్యస్థానం వివరాలను మార్పులు చేయడం జరిగింది.
మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, హర్యానా రాష్ట్రాలకు ఖైర్ కలపను రవాణా చేసినట్లు ఆధారాలు లభించాయి.

### ఇతర రాష్ట్రాల్లో సీజ్‌లు

మధ్యప్రదేశ్‌లోని ఝబువా, అలీపూర్ జిల్లాల్లో ఖమ్మం మూలంగా చూపించే ఎన్‌ఓసీలతో వెళ్తున్న వాహనాలను స్థానిక అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు రిపోర్టులు అందాయని డీఎఫ్ఓ పేర్కొన్నారు.

### క్రమశిక్షణా చర్యలు

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌పై శాఖాపరమైన విచారణ పెండింగ్‌లో ఉంచి, డ్యూటీ లోపం, నిర్లక్ష్యం కారణంగా క్రమశిక్షణా చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.

### తదుపరి చర్యలు

ఈ కేసును తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్), హైదరాబాద్‌కు నివేదించారు.
మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాల డీఎఫ్ఓలకు తమ పరిధిలో అక్రమ నరికివేతలు, ఎన్‌ఓసీ దుర్వినియోగంపై కఠిన నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### శాఖ స్పష్టీకరణ

"అటవీ ఉత్పత్తుల రవాణాలో అవినీతి, కుట్రల పట్ల శాఖ జీరో టాలరెన్స్ విధానాన్ని కొనసాగిస్తుంది. చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొన్న అధికారులు లేదా వ్యక్తులపై కఠిన క్రమశిక్షణా, క్రిమినల్ చర్యలు తప్పవు," అని ఖమ్మం జిల్లా అటవీ అధికారి తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గేలుపునకు

# కార్యకర్తలు సైనికులవలే పని చేయాలి

**-ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్.**



**బయ్యారం/అక్టోబర్ 6 (జర్నలిస్ట్ వార్త):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలు సైనికుల వలే పని చేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. సోమవారం బయ్యారం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు తాత గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి పలు సూచనలతో దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి హరిప్రియ మాట్లాడుతు బయ్యారం మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలు 1 జడ్పీటీసీ స్థానం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకునే విదంగా ప్రతి ఒక్క లీడర్ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని అదేవిధంగా 29 గ్రామపంచాయతీలు అన్ని సర్పంచ్ లు గెలవాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ, మురళి కృష్ణ,అంగోత్ బిందు,సింగారం శ్రీను,ఏనుగుల ఐలయ్య,లక్ష్మణ్ నాయక్,జగన్,రేపాకుల వెంకన్న,అంగోత్ శ్రీ కాంత్,జర్పుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు







**వర్ధన్నపేట/అక్టోబర్ 6(జర్నలిస్ట్ వార్త):** స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రామవరం ఎంపీటీసీ పరిధిలో ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటీసీ ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థలలో అన్ని ఎంపిటిసి పరిధిలో గులాబీ జెండా ఎగరవేసి ఎంపీపీ జెడ్పిటిసిని కైవసం చేసుకోవాలని,దానికి అనుగుణంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు,అదేవిధంగా వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ లోని చేరుతున్న వారిని కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య,సిల్వర్ కుమార స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుముల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ కర్ర వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ సోమయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సోమయ్య, రైతు కన్వీనర్ సత్యం,మాజీ సర్పంచ్ లు వెంకన్న,ఐలయ్య, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు,మహిళా సోదరి మణులు మరియు యూత్ సభ్యులు మో,,వారు పాల్గొన్నారు.



## రాయగూడెంలో వైభవంగా శ్రీ సరస్వతీ యజ్ఞం





**హనుమకొండ బ్యూరో/ అక్టోబర్ (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా రాయగూడెం గ్రామంలోని శ్రీ సరస్వతీ మాత దేవాలయంలో ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య 510వ శ్రీ సరస్వతీ యజ్ఞం అంగరంగ వైభవంగా జరిగింది. వాస్తు శిల్పి రామగిరి సోమలింగం- సోమలక్ష్మి దంపతులచే నిర్మితమైన ఈ దేవాలయంలో, క్రీస్తు శేషులు అష్టకాల నరసింహ రామా శర్మ స్థాపించిన శ్రీ సరస్వతీ క్షేత్రం, అనంతసాగర్ (సిద్దిపేట జిల్లా) అధ్యక్షుడు అష్టకాల విద్యా మనోహర శర్మ అధ్యక్షతన యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞానికి జనగామ జిల్లా తరిగొప్పుల గ్రామానికి చెందిన జీడిగా అరుణ కృష్ణమూర్తి దంపతులు యజ్ఞకర్తలుగా వ్యవహరించారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి యజ్ఞంలో పాల్గొని శ్రీ సరస్వతీ మాత కృపాకటాక్షాలు పొందారు. భక్తులు భజనలు, వేదఘోషాల నడుమ అమ్మవారిని దర్శించుకొని ఆనందభాష్పాలు పూశారు.

## డిప్యూటి కలెక్టర్ రాకేష్ కు ఘన సన్మానం



**వర్ధన్నపేట/అక్టోబర్6(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 1 ఫలితాలలో డిప్యూటి కలెక్టర్గా సెలెక్ట్ అయిన రాయపర్తి మండలం బంధనపల్లి గ్రామానికి చెందిన దళిత జాతి ముద్దుబిడ్డ ఇల్లందుల రాకేష్ ను సోమవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో మాస్ (మహాఆది సేవ సమితి) సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇటీవల నిర్మల్ జిల్లా డిప్యూటి కలెక్టర్ గా ఇల్లందుల రాకేష్ నియమించబడిన సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి రాగా వరంగల్ డిసిహెచ్ఓ డాక్టర్ రాంమూర్తి, మాస్ సభ్యులు డాక్టర్ అలువాల విజయ్ కుమార్, సీనపల్లి విక్రమ్ కుమార్, కొండేటి మధు, కొండేటి భాస్కర్, మేడ సుదర్శన్ లు డిప్యూటి కలెక్టర్ రాకేష్ ను శాలువా, పూలబోకేతో ఘనంగా సన్మాంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జాతిలో జన్మించి కడు పేదరికం పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి గ్రూప్ 1 ఫలితాలలో డిప్యూటి కలెక్టర్ గా ఎంపిక కావడం చాల గర్వంగా ఉందని వారు అన్నారు. అతి త్వరలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహాఆది సేవ సమితి చేస్తున్న యజ్ఞాన్ని పరిచయం చేసి డిప్యూటి కలెక్టర్ రాకేష్ ను మాస్ లోకి ఆహ్వానించారు.

# బెంగళూరులో తేల్చుకుని రండి: రేవంత్ రెడ్డికి కవిత డిమాండ్

**హైదరాబాద్అక్టోబర్6 (జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక సూచన చేశారు. అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు విషయమై కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చించి ఒక స్పష్టమైన నిర్ణయానికి రావాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "కర్ణాటకలో పర్యటించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లిఖార్జున ఖర్గేతో చెప్పించి అల్మట్టి ఎత్తు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి" అని ఆమె పేర్కొన్నారు. దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చే అల్మట్టి ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఎందుకు మాట్లాడటం లేదని కవిత ప్రశ్నించారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలే



ఉన్నాయని, రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు కాంగ్రెస్ అధిష్ఠానమే పెద్ద దిక్కు అని ఆమె గుర్తు చేశారు. మల్లిఖార్జున ఖర్గేను పరామర్శించి రాజకీయాలు మాట్లాడేందుకు కర్ణాటకలో పర్యటిస్తున్న రేవంత్ రెడ్డికి ఆమె ఒక విజ్ఞప్తి చేశారు. సొంత జిల్లాతో సహా దక్షిణ తెలంగాణకు సాగునీరు అందకుండా చేసే అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపుపై బెంగళూరులోనే ఒక స్పష్టమైన హామీ తీసుకొని తెలంగాణకు తిరిగి రావాలని ఆమె హితవు పలికారు. మల్లికార్జున ఖర్గేను ఒప్పించి, మెప్పించి ఆయన ద్వారా కర్ణాటక ముఖ్యమంత్రికి అల్మట్టి ప్రాజెక్టుపై స్పష్టమైన సూచనలు వచ్చేలా చూడాలని కోరారు. అల్మట్టి ఎత్తు తగ్గింపుపై స్పష్టమైన ప్రకటనతోనే రేవంత్ రెడ్డి తెలంగాణలో అడుగు పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు.